DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, అక్టోబర్ 28 2025

## సార్లు రాని సర్కారు దావఖాన..




- అలవెన్సలు తీసుకుంటూ అందనంత దూరంలో..
- ఆఫీసులో దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు..
- ఉన్నతాధికారులకు చెప్పిన అంతే సంగతులు..
- ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు..

మంగపేట అక్టోబర్ 27డీడీ 9వార్త

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నెలకొల్పిన దవాఖానల్లో పరిస్థితి దారుణంగా మారింది. రోజూ రాని సిబ్బంది, నిర్లక్ష్య వైద్యులు, మూతపడ్డ గదులు ఇవే ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల వాస్తవ దృశ్యాలుగా మారాయి. ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దవఖాన సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఉదయం 11 గంటల సమయం అయినా గాని సిబ్బంది ఆసుపత్రికి రావడంలేదని ప్రజలు వాపోతున్నారు.

2 లో





## లోకాన్ని ఏలిన రామయ్య సన్నిధిలో

# అస్వచ్ఛత

### భద్రాచలం గోదావరి తీరంలో పారిశుధ్య లోపం

- వరద తగ్గినా బురద తొలగింపు పనులల్లో నిర్లక్ష్యం
- చెత్త, బురదతో నిండిన తీరం
- ఘాట్లు వద్ద వెదజల్లుతున్న దుర్వాసన
- స్థానఘట్టాల వద్ద కాలు జారి పడి భక్తురాలికి తీవ్ర గాయాలు
- కార్తీక మాసం కావడంతో కిక్కిరిసిన భక్తుల రద్దీ
- చర్యలు లేకపోవడం తో భక్తుల ఆగ్రహం
- బురద తొలగించి, బ్లీచింగ్ చల్లి , శుభ్రత చర్యలు తీసుకోవాలని భక్తుల డిమాండ్

2 లో

భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త):

ప్రభుత్వం పారిశుధ్యంపై ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నా, పవిత్ర క్షేత్రం భద్రాచలంలోని గోదావరి స్నాన ఘాట్ల వద్ద పారిశుధ్య లోపం మాత్రం భక్తుల నిత్య ఇబ్బందిగా మారింది. కార్తీక మాసం ప్రారంభంతో భక్తులు వేల సంఖ్యలో తరలివస్తున్న వేళ, ఘాట్ల వద్ద పేరుకుపోయిన బురద, చెత్త, జిగురుమట్టి వలన గోదావరి తీ-రప్రాంతం దుర్వాసనతో కమ్ముకుంది.

## అభివృద్ధి పేరుతో పార్టీ మారాడు

- తను మాత్రం బాగా అభివృద్ధి అయ్యాడు
- రోడ్లు మరమ్మత్తులు చెయ్యాలని చేపట్టిన రస్తారాకోలో
- ఎమ్మెల్యే పై మండిపడ్డ కృష్ణారెడ్డి



13 లో

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- డిసెంబర్ నెలలోపు పూర్తిచేయాలి
- సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి సీతక్క
- మేడారం జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



12 లో

## అంతా నా ఇష్టం...

- ఆలయంలో ఆయన పెత్తనం...
- అర్చకులు, ఉద్యోగులపై ఆజమాయిషీ
- బయటకు చెప్పుకోలేక బాధలు దిగమింగుకోలేక



8 లో



# లోకాన్ని ఏలిన రామయ్య సన్నిధిలో అస్వచ్ఛత







**భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త):**

లోకాన్ని ఏలిన శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో ఇలా అస్తవ్యస్తమైన పారిశుధ్యం కనిపించడం భక్తులను తీవ్రంగా కలిచివేస్తోంది. పవిత్ర స్నానం కోసం వచ్చే భక్తులు జారిపడి గాయాల పాలవుతున్నారు సోమవారం ఉదయం ఓ భక్తురాలు జారిపడడం తో తీవ్ర గాయలవ్వగా హుటాహుటిన అంబులెన్స్ లో వైద్యశాల కి తరలించారు ఇలాంటి సంఘటన లు జరిగిన దాఖలాలు చాలానే ఉన్నాయి.అంతేకాదు ఇక్కడ భక్తులకు దుర్వాసన చెత్తతో బాధపడుతున్నారు. "భగవంతుడు నివసించే ఈ తీర్థక్షేత్రంలో ఈ దృశ్యం చూడటం బాధాకరం" అని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇటీవల వరద తగ్గిన తర్వాత ఘాట్ల వద్ద పేరుకుపోయిన బురదను ఇంకా తొలగించకపోవడం, బ్లీచింగ్ లేకపోవడం, చెత్త పేరుకుపోవడం వల్ల పర్యాటకులకు కూడా తీవ్ర ఇబ్బంది కలుగుతోంది

పవిత్ర కార్తీక మాసం ప్రారంభంతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలంలో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి స్నాన ఘాట్ల వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు తెల్లవారుజామున నుంచే భక్తులు భారీగా తరలివస్తున్నారు.

ఈ క్రమంలో సోమవారం ఉదయం గోదావరి స్నానాల ఘాటు వద్ద పూజల కోసం వచ్చిన ఓ మహిళా భక్తురాలు ప్రమాదానికి గురైంది. ఇటీవల వరద తగ్గడంతో ఘాట్ల వద్ద పేరుకుపోయిన బురద, జిగురుమట్టి కారణంగా ఆమె కాలుజారి కిందపడింది. నడవలేని స్థితిలో బాధపడుతుండటాన్ని గమనించిన సిమ్మర్ రామకృష్ణ, స్థానిక ఫోటోగ్రాఫర్లు వెంటనే స్పందించి భక్తురాలను భుజాలపై మోసుకొని అంబులెన్స్ వరకు తీసుకెళ్లారు. అనంతరం 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వైద్యుల ప్రకారం ఆమెకు ఎడమ కాలుకు ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది.

గోదావరి వరద తగ్గిన తర్వాత స్థాన ఘట్టాల వద్ద బురద, చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ కారణంగా స్నానానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బురద తొలగించి, బ్లీచింగ్ చల్లి, ఘాట్ల వద్ద శుభ్రత , భద్రత చర్యలు చేపట్టాలని భక్తులు అధికారులు కోరుతున్నారు.

# సార్లు రాని సర్కారు దావఖాన..



**మంగపేట అక్టోబర్ 27డీడీ 9వార్త**

ప్రభుత్వ అధికారుల పనితీరు కారణంగా ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయించిన పరిస్థితి నెలకొందని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే అలవెన్సులు మాత్రం సమయానికి వసూలు చేసుకుంటూ, సేవల విషయంలో మాత్రం అందనంత దూరంగా ఉన్న వైద్య సిబ్బంది ప్రజలకు కష్టాలు తెస్తున్నారు. ఆఫీసు గదుల్లో కనిపిస్తున్నవి ఖాళీ కుర్చీలే.. రోగులు ఎదురుచూస్తూ బాధపడుతున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవు. తద్వారా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజల్లో నమ్మకం రోజురోజుకీ తగ్గిపోతోంది.

అలాగే మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు ఏదైనా ప్రమాదం జరగగానే తొందర గా హాస్పిటల్ కి తీసుకెళ్దామంటే మెరుగైన వైద్యం కోసం కనీసం 70 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది మండలంలోని ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీసం ఎక్రే కూడా లేని పరిస్థితి చిన్న ఎక్రే తీసుకోవడానికి కూడా ములుగు ఏరియాకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది అలా అని గ్రామాలలో పల్లె దౌఖానాలు ఏర్పాటు చేయగా అందులో పనిచేసే డాక్టర్లు కనీసం ఒక్కరోజు కూడా కానరాకుండా ఉద్యోగాలు చేస్తున్నారు పల్లె దాకాంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎంలు మాత్రమే ఉంటున్నారు పల్లె పేషెంట్లను తమదైన రీతిలో ఆశ వర్కర్లు టాబ్లెట్స్ ఇచ్చి పంపిస్తున్నారు ఇది ఇలా ఉండగా గత మూడు రోజుల క్రితం ఒక పల్లె దావకానలో 10 గంటలు కావస్తున్నా కూడా ఆ దావకానకు దానికి సంబంధించిన డాక్టర్ లేకపోవడంతో డిహెచ్ డిఎంహెచ్ఓ తో విషయం చెప్పగానే తను సానుకూలంగా మాట్లాడి సరైన పద్ధతిలో డాక్టర్లు టైం కు రాకుండా ఉంటే ఎంతటి వారినైనా పై చర్యలు తీసుకుంటానని డిఎంహెచ్ఓ తెలియజేశారు మంగపేట మండలంలోని ఏరియా హాస్పిటల్ లో ఎక్రే మరియు స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంగపేట మండలంలో ఉన్నటువంటి ప్రజలు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు

- **గిరిజన దర్బార్‌లో అందిన అర్జీలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**

**భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**



గిరిజన దర్బార్‌లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనులు వారి జీవనోపాధికి సంబంధించిన పలు సంక్షేమ పథకాలు లిఖితపూర్వకంగా రాసి అందిస్తే, అర్హులైన గిరిజనులకు తప్పనిసరిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంబంధిత యూనిట్ అధికారులు అందించడానికి కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనులు జీవనోపాధికి, వివిధ సంక్షేమ పథకాల కొరకు అర్జీలు సమర్పించారు. ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో వాటిని స్వీకరించిన పీవో రాహుల్, తన పరిధిలో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**దర్బారులో వచ్చిన అర్జీల వివరాలు**

ఈరోజు వచ్చిన అర్జీలలో ప్రధానంగా పోడు భూముల పట్టాలు ఆన్‌లైన్ చేయించుట, పోడు పట్టాలలో పేర్లు మార్పు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, నూతన చేపల సొసైటీ ఏర్పాటు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు రుణం, గిరిజన గ్రామాలలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించుట, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం, సౌర విద్యుత్ ద్వారా పంట పొలాలలో కరెంటు కనెక్షన్, ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంగా పనిచేయుటకు ఉద్యోగ భృతి మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలన్నింటినీ ఆన్‌లైన్‌లో పొందుపరిచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పీవో రాహుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏపీవో రాంబాబు, ఇన్‌చార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పీవీటీజీ అధికారి రాజారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, ఎల్‌టీఆర్‌డీటీ వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ లింగా నాయక్, జీసీసీ మేనేజర్ జయరాజ్, ఏవో నరేందర్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాపులు వద్దు

- **ఐటీడీఏ పిఓకు కాలనీ వాసుల వినతి**

**భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త):**

భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏకు ఎదురుగా ఉన్న వైయస్సార్ నగర్ సమీపంలో నడుస్తున్న బార్ మరియు బెల్ట్ షాపులను తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ వైయస్సార్ నగర్ వాసులు ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ (పిఓ) బి. రాహుల్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన గిరిజన దర్బార్‌లో భాగంగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు పిఓను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

గుడి, బడితో పాటు ఇటీవల ఆధునీకరించబడిన గిరిజన మ్యూజియం పక్కనే ఈ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వైయస్సార్ నగర్ వాసులు పిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతం గుండా యాత్రికులు, భక్తులు, విద్యార్థులు, స్థానికులు నిత్యం సంచరిస్తుంటారని, మద్యం దుకాణాలు ఉండటం వల్ల అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతల సమస్యలతో పాటు పవిత్రమైన ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు జరగడం సరికాదని వారు పేర్కొన్నారు.

ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే కాలంలోనైనా సదరు బార్, బెల్ట్ షాపులను ఈ ప్రాంతం నుంచి ఎత్తివేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని పిఓకు విన్నవించారు. వైయస్సార్ నగర్ వాసుల సమస్యలను సావధానంగా విన్న పిఓ బి. రాహుల్, ఈ విషయంపై తగిన పరిశీలన జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కార్యదర్శి కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి. రవి, తోకల చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన నిరుద్యోగులకు డిజిటల్ వేదిక: ఐటీడీఏ ద్వారా ఉద్యోగావకాశాలు

- **ట్రైకార్ సహకారంతో ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్ ఏర్పాటు -- ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ట్రైకార్ (TRICOR) ద్వారా గిరిజన నిరుద్యోగ యువతీ యువకులను ఉద్యోగులుగా మార్చేందుకు, వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ సహకారంతో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఒక డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ (సమగ్ర



గిరిజనాభివృద్ధి సంస్థ) ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ (వెబ్‌సైట్) ఉద్యోగులను అన్వేషించే నిరుద్యోగులకు మరియు ఉద్యోగం కల్పించే




పరిశ్రమలకు మధ్య వారధిగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ఈ వేదిక ద్వారా గిరిజన యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు.

వెబ్‌సైట్ చిరునామా: https://deet.telangana.gov.in/

ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు వెంటనే పైన తెలిపిన వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ కోరారు. నమోదు చేసుకున్న వారి విద్యార్హతలను బట్టి ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించబడునని ఆయన పేర్కొన్నారు.

మరిన్ని వివరాలు, నమోదు ప్రక్రియలో సందేహాల నివృత్తి కోసం భవిత సెల్, ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గిరిజన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రైవేటు రంగంలో ఉపాధి పొందాలని పీవో బి. రాహుల్ ఆకాంక్షించారు

# ఎమ్మెల్యే కు వెంకటాపురం సమస్యలపై వినతి

- **పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**అశ్వాపురం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**



మణుగూరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వెంకటాపురం గ్రామ పంచాయతీకి చెందిన సమస్యలపై గ్రామస్థులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. వెంకటాపురం గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రాల్లో ప్రధానంగా గ్రామ పంచాయతీలోని సర్వే నెంబర్ 27 లోని రెవెన్యూ పట్టాల జారీ సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం, పొలాలకు వెళ్లే రోడ్ల మరమ్మతులు, అలాగే మామిళ్లవాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఆఫ్‌లైన్ దరఖాస్తుల మంజూరు వంటి సమస్యలను ప్రస్తావించారు.

గ్రామస్థుల సమస్యలను ఆలకించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలన్నింటినీ కచ్చితంగా పరిష్కరిస్తామని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే హామీ పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం లో కార్తిక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ

**కాటారం అక్టోబర్ 27(డి డి 9 వార్త )**

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల పెరిగింది. ముందుగా భక్తులు గోదావరి తీరంలో స్నానాలు చేసి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసి నదిలో దీపాలు వదిలారు. అక్కడి నుండి ఆలయంకు వచ్చి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం పార్వతీ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశాక, ఉసిరి చెట్ల వద్ద దీపాలు వెలిగించారు. అక్కడే అర్చకులకు దీపదానం చేశారు. వివిధ పూజల ద్వారా ఆలయం కు రూ. 3,2,0000 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



## ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు – పేద ప్రజలకు వరం : మొలుమూరి శ్రీనివాస్



**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

పేద కుటుంబాల ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించే నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనీయమని బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. రామగిరి మండలంలోని పేద కుటుంబాలకు ఉజ్వల యోజన కింద ఉచిత ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ మహిళలు పొగరహిత వంట చేసుకునే అవకాశం లభిస్తుందని, ఆరోగ్య సమస్యలు తగ్గి పర్యావరణం మరింత శుభ్రంగా మారుతుందని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఇంధనం కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మహిళల జీవన ప్రమాణం మెరుగుపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలు సమీప గ్యాస్ ఏజెన్సీ లేదా గ్రామ వలంటీర్ ద్వారా ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మొలుమూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గ్యాస్ కనెక్షన్ పొందడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఓటర్ ఐడి, ఫోన్ నెంబర్ సమర్పించాలని సూచించారు. మహిళల పేరుతోనే కనెక్షన్ మంజూరు చేయబడుతుందని తెలిపారు.

ప్రతి గ్రామంలో ఉజ్వల పథకం అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు బీజేపీ నాయకులు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ప్రతి పేదింట్లో పొగ కమ్ముకోకుండా వెలుగు వెలగాలి అన్న లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు సహాయపడతారని మొలుమూరి శ్రీనివాస్ అన్నారు.

---



## ఏరియా హాస్పిటల్‌పై ఆకస్మిక తనిఖీ!

- **సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ సడెన్ ఇన్‌స్పెక్షన్ – పేషెంట్ల సమస్యలు ప్రత్యక్షంగా విన్నారు**
- **గర్భంలో మృతశిశువు తల్లిని పరామర్శించిన సీఎంఓ – వెంటనే చర్యలకు ఆదేశాలు**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండంలో ఈరోజు సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్లడ్ బ్యాంక్, ల్యాబ్, ఎక్స్‌రే, సీటీ స్కాన్ విభాగాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినా వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం వార్డుల్లో పేషెంట్లను మరియు వారి అటెండర్లను స్వయంగా కలసి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. అంబిక, డివిజనల్ సీఎంఓ డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ మద్దిలేటి, మాట్రన్ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు. తనిఖీ సమయంలో గర్భంలో చనిపోయిన పాప తల్లిని పరామర్శించిన సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆమెకు ధైర్యం చెప్పి, పూర్తి వైద్య సహాయం అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు.

---

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

- **ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**



రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న కట్టుబాటు ప్రతీ చర్యలో ప్రతిఫలిస్తుందని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం పాలకుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన, తన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ఈరోజు ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రమకు గౌరవం ఇచ్చే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగేలా అన్ని సదుపాయాలు కల్పించనున్నామని హామీ ఇచ్చారు. పాలకుర్తి ప్రాంతం పచ్చని ధాన్య గోదాముగా మారేందుకు రైతులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు రైతు బంధు, రైతు భీమా, నీటి సదుపాయాలు, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...**

గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రైతులకు తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు, సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక రైతులతో సంభాషించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

---





# విద్యార్థుల కోసం రామగుండం పోలీస్ ఓపెన్ హౌస్!!

- **పోలీస్ విధులపై ప్రత్యక్ష అవగాహన**
- **ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై చక్కటి ప్రదర్శనలు**
- **సైబర్ నేరాలపై హెచ్చరికలు... డాగ్ స్క్వాడ్ ప్రదర్శనతో విద్యార్థులు మంత్రముగ్ధులు**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈరోజు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పరిధిలోని పాఠశాలలు, కళాశాలల నుండి 1000 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో షీ టీమ్స్, భరోసా సెంటర్, సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్ యూనిట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, గంజాయి నిరోధక కిట్ తదితర విభాగాల పనితీరును ప్రత్యక్షంగా చూపించారు.

**కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ...**

పోలీసులు కేవలం నేరస్తులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాలి” అని అన్నారు. అదేవిధంగా సీపీ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు జాగ్రత్త సూచనలు చేశారు. సైబర్ నేరం జరిగితే 1930 టోల్‌ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. డాగ్ స్క్వాడ్ ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. విద్యార్థులు పోలీస్ ఎక్విప్మెంట్, బీడీ టీమ్ సామగ్రి, సాంకేతిక పరికరాలను ఆసక్తిగా వీక్షించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్ఏసీపీ ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.





# యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

- **అన్నిరంగాల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం**
- **ఎంపీ గడ్డం వంశీ**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**




యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ పేర్కొన్నారు. త్వరలో పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం పెద్దపల్లి నూతన ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఎన్నికల నాటినుంచి నేటివరకు ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రోడ్లు, రైల్వే, విమాన సేవలు విస్తృతంగా ఉండాలని, అందుకు తగిన మౌలిక వసతులు సృష్టించడమే తన లక్ష్యమని తెలిపారు. టూరిజం అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పర్యాటక వృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత ప్రతినిధిగా ప్రసంగించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 'ఆర్థిక వ్యవస్థ మరియు ప్రస్తుత సవాళ్లు' అనే అంశంపై ప్రసంగించే అవకాశం రావడం తనకు గర్వకారణమని చెప్పారు. "మన తెలంగాణ నుంచి 40 ఏళ్ల తర్వాత మళ్లీ నేను యుఎన్‌ఓ వేదికపై మాట్లాడటం అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. ఇటీవల దుబాయ్ ఇన్వెస్టర్లను కలసి, పెద్దపల్లి-మంచిర్యాల ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించానని వంశీ తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ ఆధ్వర్యంలో 10,000 మందికి పైగా యువతకు ఉపాధి కల్పించిన మెగా జాబ్ మేళా ఆదర్శంగా ఉందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి గారికి సూచించానని తెలిపారు. రామగుండం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు కోసం కృషి కొనసాగుతోందని, కేంద్రం సహకారంతో ఎన్ని అడ్డంకులు ఉన్నా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అలాగే ఆర్.ఎఫ్.సి.ఎల్ హెడ్‌ఆఫీస్‌ను రామగుండంకు మార్చడం ద్వారా యూరియా సరఫరా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలమని తెలిపారు. రామగిరి ఖిల్లాను టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.5 కోట్ల నిధులతో రోప్‌వే ప్రాజెక్టు సహా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల ఘన సన్మానం**

నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటైన తర్వాత తొలిసారిగా వచ్చిన ఎంపీ గడ్డం వంశీకి జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ప్రెస్ మీట్ అనంతరం జర్నలిస్టులు ఎంపీని పుష్పగుచ్చాలతో సన్మానించారు. జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన సదుపాయాలపై చర్చ జరిగింది.



# మంత్రి శ్రీధర్ బాబుపై నోరు జారితే క్షమించం!

- **ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**
- **ప్రజా క్షేమం కోసం కష్టపడుతున్న నాయకుడిపై అసత్య ప్రచారం ఆపాలి**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన... మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత విషయాలపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. ప్రజా సేవలో నిమగ్నమైన నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించాలనే ప్రయత్నం బి ఆర్ ఎస్ నేతలు చేస్తున్నారు అని విమర్శించారు. ఇకపై శ్రీధర్ బాబు గారిపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు నిశ్శబ్దంగా ఉండరు, తగిన బుద్ధి చెప్తారు, అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలల ఉద్యోగం... ఇక దూరం కాదు!!

- **విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం చూపిన ఆర్ టెక్ సొల్యూషన్స్**
- **ప్రతి విద్యార్థిలో ఒక ప్రతిభ ఉంది – దాన్ని వెలికితీస్తాం: సీఈఓ సుర్గోని రోహిత్**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని లోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో, ఆర్టెక్ సొల్యూషన్స్ సంస్థతో కలిసి ప్రతి విద్యార్థి కలల ఉద్యోగం వైపు మార్గదర్శనం" అనే అంశంపై ఒక రోజు కెరీర్ అవగాహన మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. జై కిసాన్ ఓఝా నాయకత్వంలో, వైస్ ప్రిన్సిపల్ డా. సాంబ శివరావు పర్యవేక్షణలో జరిగింది. కామర్స్ విభాగాధిపతి వి. అంజనేయులు గారు, ఉపాధ్యాయులు ఎం. నరేష్, అజయ్ కుమార్, శ్రీ రవీందర్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ప్రిన్సిపల్ డా. జై కిసాన్ ఓఝా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తన కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే జీవితంలో విజయాన్ని సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు తమ సామర్థ్యాలను విశ్వసించి, నిరంతర కృషితో ముందుకు సాగాలని సూచించారు. వనరుల వ్యక్తిగా (రిసోర్స్ పర్సన్) ఆర్టెక్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు మరియు సీఈవో సుర్గోని రోహిత్ గారు పాల్గొన్నారు. ఆయన విద్యార్థులకు రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ టెక్నిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, మరియు ప్రస్తుత ఉద్యోగ అవకాశాలపై విశ్లేషణాత్మక అవగాహన కల్పించారు. సీఈవో సుర్గోని రోహిత్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుంది. సరైన మార్గదర్శకత, శిక్షణ, మరియు పట్టుదలతో వారు తమ కలల కెరీర్‌ను సాధించగలరు. విద్యార్థులను ప్రేరేపించి, ఉద్యోగ విజయ దిశగా తీసుకెళ్లడం మా లక్ష్యం అని తెలిపారు వర్క్‌షాప్‌లో భాగంగా విద్యార్థులు మాక్ ఇంటర్వ్యూలు, రిజ్యూమ్ ప్రాక్టీస్ సెషన్లలో పాల్గొని ప్రొఫెషనల్ అనుభవాన్ని పొందారు. కార్యక్రమం ముగింపులో శ్రీ వి. అంజనేయులు ధన్యవాదాలు తెలుపుతూ, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మరియు రోహిత్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కెరీర్ దిశగా కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసం మరియు ప్రేరణను కలిగించింది.



# ఆత్మీయ సమ్మేళనంలో ఆత్మీయత చాటిన చందానాపూర్ పూర్వ విద్యార్థులు

- **22 ఏళ్ల తర్వాత సహచరుల కలయిక – జ్ఞాపకాల పునరావృతం**
- **ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సహ విద్యార్థిని కుటుంబానికి రూ.25,000 సాయం**
- **గురువులతో కలసి పాత రోజులు గుర్తు చేసుకున్న 2002–03 బ్యాచ్**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

రామగిరి మండలంలోని జెడ్‌పీహెచ్‌ఎస్ చందానాపూర్ 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సుదీర్ఘ 22 సంవత్సరాల అనంతరం ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ గురువుల సమక్షంలో పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ, స్నేహబంధాన్ని మరింత బలపరిచారు. పాఠశాల కాలంలో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమ్మేళనంలో సహ విద్యార్థిని తోకల స్వప్న భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పూర్వ విద్యార్థులు సంఘీభావంగా రూ.25,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సహ విద్యార్థులు పరస్పరం స్నేహసంబంధాలను పునరుద్ధరించుకోవడంతోపాటు, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గురువులు విఠల్ రావు, వేణుగోపాల్ రెడ్డి, దామోదర్, నబి సాహెబ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రేమాభిమానాలను ప్రశంసించారు.

# చలో ఏటూర్ నాగారం.. చర్ల జేఏసీ

- **నవంబర్ 3న చలో ఏటూర్ నాగారం పోస్టర్ రిలీజ్ చేసిన చర్ల జేఏసీ**

**చర్ల, అక్టోబర్ 27 (డిడి 9 వార్త)**

చర్ల లో అంబేద్కర్ సెంటర్ వద్ద చర్ల మండల జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ, వైస్ చైర్మన్ కంగాల అభి, కార్యదర్శి కారం నరేష్, ఆదివాసీ సంక్షేమ పరిషత్, తుడుం దెబ్బ, గోండ్వాన సంక్షేమ పరిషత్, నాయక్ పోడు ఉపాధ్యాయుల సంఘం, మూలవాసి మానవ హక్కుల పరిరక్షణ వేదిక, ఉద్యమకారులు, వివిధ రాజకీయ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నవంబర్ 3న చలో ఏటూర్ నాగారం పోస్టరు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని పోస్టర్లను రిలీజ్ చేశారు. చర్ల ఆదివాసి గ్రామాలు, గూడాల నుంచి భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడెం విజయ్ రావు, శ్యామల రామారావు,తోకల లక్ష్మీపతి, గుర్రం వీరభద్రం, బెండ బోయిన సర్వేశ్వరరావు , కనితి మురళి, సోడి ప్రదీప్, అల్లూరి శ్రీను, గుండి చిట్టి బాబు, గొంది శోభన్ బాబు, తాటి శ్రీను, పోడియం వెంకటేశ్వర్లు, కారం సురేష్, పాండురాజు, నాగరాజు పాల్గొన్నారు.



# కార్తీక మాసం తొలి సోమవారం



- **శివాలయంలో లక్ష శివ సహస్రనామ పారాయణం ఘనంగా**
- **చంద్రశేఖర్ అయ్యగారు, కాశీ అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో మహిళా భక్తుల భాగస్వామ్యం**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా రామాలయం పరిసరంలోని శివాలయంలో భక్తి శ్రద్ధల నడుమ లక్ష శివ సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చంద్రశేఖర్ అయ్య గారు మరియు కాశి అన్నపూర్ణమ్మ గారు ఆధ్వర్యంలో మహిళా భక్తులు భక్తిపూర్వకంగా చేపట్టారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ఓం నమః శివాయ నినాదాలతో వాతావరణాన్ని భక్తిమయంగా మార్చారు.

పారాయణంతో పాటు లలితా సహస్రనామ పారాయణం కూడా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణం పూలతో, దీపాలతో అలంకరించబడి, మంత్రోచ్చారణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పారాయణం అనంతరం భక్తులు పంచామృతాభిషేకం, దీపారాధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయబడింది.

కార్తీక మాసం ఆరంభం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భక్తుల్లో భక్తి పరవశాన్ని కలిగించింది.






# రోడ్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలి..

- **బీటీపీఎస్ బొగ్గు లారీలను తిరగనివ్వం..**
- **రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టిన రేగా**

**మణుగూరు, అక్టోబర్ 26, డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారుల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. సోమవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక చోట్ల రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని ప్రజలు వాహనాల్లో తిరగాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న ఇంతవరకు ఎక్కడ కూడా రోడ్లను బాగు చేసిన సందర్భాలు లేవన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి మాత్రం జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి టెండర్లు, కమిషన్ల పై ఉన్న సోయి ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. ముఖ్యంగా మణుగూరు నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ కు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా తయారై మోకాళ్లోతు గుంతలు ఏర్పడ్డ పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం లక్షల నిధులను తీసుకువచ్చే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. వెంటనే నిధులు కేటాయించి రోడ్లను బాగు చేయలేకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోషం నరసింహారావు, కుర్రి నాగేశ్వరరావు, లక్ష్మణ్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, దర్శనాల శ్రీనివాస్, ఆవుల నరసింహారావు, బోశెట్టి రవి, నూకరపు రమేష్, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కదంబపూర్‌లో సాంక్షన్ అయిన మార్కెట్–2 ప్రారంభించండి

- **రైతులకు సహకరించాలంటూ సహకార సంఘం చైర్మన్‌కు విజ్ఞప్తి**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామ రైతులు, తమ గ్రామంలో ఇప్పటికే సాంక్షన్ అయిన మార్కెట్ నంబర్-2ను ప్రారంభించి రైతులకు తక్షణ సహకారం అందించాలని కోరారు. గ్రామంలో సుమారు 2300 ఎకరాలకు పైగా వరి సాగు జరుగుతుండగా, సంవత్సరానికి రెండు పంటలు పండే ఈ ప్రాంతంలో రైతులకు సౌకర్యం కల్పించేందుకు మార్కెట్-2 ఏర్పాటు అవసరమని రైతులు తెలిపారు.

ఇంతకుముందు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిసిఓ, సహకార సంఘం చైర్మన్, సిఓ తదితర అధికారులకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తులు అందజేయగా, అధికారులు స్పందించి కదంబపూర్‌లో మార్కెట్-2 సాంక్షన్ చేస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

అయితే, ఇప్పటివరకు మార్కెట్ ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడంలేదు. వెంటనే మార్కెట్-2ను ప్రారంభించి, రైతుల ప్రయోజనాన్ని కాపాడాలి" అని వారు సహకార సంఘం చైర్మన్ మరియు సిఓ గారికి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో గోస్కుల రాజయ్య, తొంటి బీరయ్య, కడారి సునీల్, పెద్ది సదయ్య, కర్రె గట్టయ్య, మీస సంతోష్, గోస్కుల తిరుపతి, గోస్కుల జగ్గయ్య, గోస్కుల కొమురయ్య, గోస్కుల ఐలయ్య, అప్పల శ్రీను, తొంటి రాజయ్య, మీస రాజయ్య, తొంటి తిరుపతి, తొంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా

- **3922 దరఖాస్తుల గాను 88 దుకాణాలకు లైసెన్సులు..**
- **పారదర్శకంగా నిర్వహించాం కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 26, డిడి9 వార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు.

కార్యక్రమం మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో, వీడియో రికార్డింగ్‌తో, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజల సమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు అందగా, 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యం విక్రయం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు, సమయాలు, పరిమితులు తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన లక్ష్యం ఆదాయం సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. డ్రా కార్యక్రమం ఎటువంటి గందరగోళం లేకుండా, సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










# వద్దురా నాయనా గుంతల పాలనా..

- **రోడ్లపై తట్టెడు మట్టి పొయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం..**
- **మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26, డిడి9 వార్త**

కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లను బాగు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి పై పడ్డ గుంతల వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ మీద పెట్టే శ్రద్ధ ప్రజా పాలన మీద లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 22 నెలల కాలం గడుస్తున్న పాడైన రోడ్ల వద్ద తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని మండి పడ్డారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన ఉంటేనే రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని చెప్పారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్లకు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని అన్నారు. పాడైన రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ ఇవ్వాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేయలేదని, 6 గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను దగా చేశారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, చదువుకునే విద్యార్థినికి స్కూటీలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, పెన్షన్ల పెంపు, మహిళలకు రూ.2500 వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. తక్షణమే రోడ్లను బాగు చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, లక్ష్మీదేవి పల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ నాయక్, బాబుజానీ, మధు, నిజాం, హైమద్, అశోక్, రాసపల్లి శీను, సురేందర్, బాబా, అమన్, మనోజ్, యుగంధర్, చందు, షణ్ముఖ సాయి, అబ్బు, చందు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో పీసా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి

- **కోడిపే నయోమి, జై ఆదివాసీ యువశక్తి మహిళా అధ్యక్షులు ములుగు జిల్లా**

**ఏటూరునాగారం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**

ఏటూరునాగారం లో ఈసం ఇందు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జై ఆదివాసి యువశక్తి మహిళా జిల్లా అధ్యక్షులు కోడిపే నయోమి మాట్లాడుతూ ప్రతి ఐటీడీఏల పరిధిలో 5 సంవత్సరాలకు ఒకసారి ఐటీడీఏ పీఓ పీసా చట్టం ప్రకారం డిప్యూటీ తహసీల్దార్ కంటే తక్కువ ర్యాంక్ కానటు వంటి ప్రభుత్వ ఉద్యోగిని నియమిస్తూ ప్రతీ గ్రామానికి ఒక పీసా ఉపాధ్యక్షుడిని, పీసా కార్యదర్శిని మరియు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. చివరిసారిగా ఎన్నుకున్న కమిటీల కాలపరిమితి అయిపోయి 11 నెలల కాలం అయిపోయినా ఐటీడీఏ పీవో ఇప్పటివరకు పీసా గ్రామ కమిటీలు వేయకుండా కాలయాపన చేస్తూ ఇసుక సొసైటీలకు, వైన్స్ షాపులకు మరియు ఇతర పనులకు కమిటీలు లేకుండానే చట్ట విరుద్ధంగా అధికారులను గ్రామాలకు పంపించి ఆదివాసుల హక్కులకు భంగం కలిగే విధంగా పీసా గ్రామసభలు నిర్వహించడం చూస్తే ఐటీడీఏ పీవో మరియు కలెక్టర్ ఆదివాసి చట్టాల మీద గౌరవం లేదని, ఆదివాసుల చట్టాలను ఏజెన్సీ లోని గిరిజనేతరులకు చుట్టాలుగా




మార్చారని స్పష్టంగా కనిపిస్తోంది అని వాపోయారు. అలాగే పీసా కమిటీలు లేకుండా ఎలా పరిపాలన చేస్తారని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పీసా కమిటీలు ఏర్పాటు చేసిన తర్వాతనే పీసా గ్రామసభలు నిర్వహించాలని లేని పక్షంలో జై ఆదివాసి యువశక్తి ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసం ఇందు, జై ఆదివాసీ యువశక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం భారతి, మరియు సభ్యులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలకం: సీఐ అశోక్ రెడ్డి

**అశ్వాపురం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**

మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని అశ్వాపురం సిఐ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్) అశోక్ రెడ్డి ఉద్ఘాటించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం 'చైతన్యం - డ్రగ్స్‌పై యుద్ధం' (Chaitanyam - War on Drugs) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి జగదాంబ సెంటర్ వరకు ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులు నడిచారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




ర్యాలీ అనంతరం సీఐ అశోక్ రెడ్డి విద్యార్థులకు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై సమగ్ర అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలను సేవించడం వల్ల శారీరకంగా, మానసికంగా, కుటుంబపరంగా, సామాజికపరంగా ఎదురయ్యే సమస్యలను, అలాగే చట్టాల ద్వారా పడే తీవ్ర శిక్షలను ఆయన వివరించారు.

అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం గానీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం గానీ తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100' నంబర్‌కు తెలియజేయాలని విద్యార్థులను కోరారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని, ఈ లక్ష్య సాధనలో ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని సీఐ అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ రాజేష్, ఇతర పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి

**భూపాలపల్లి అక్టోబర్ 27 (డి డి 9 వార్త)**

పైరవీలకు తావు లేకుండా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ప్రజలు నిర్భయంగా పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు ప్రజా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని, చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. . శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.



# విధి నిర్వహణలో ఉన్న మున్సిపల్ కార్మికురాలు ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి

**నిజామాబాద్ డిడి 9వార్త:**



బోధన్ పట్టణంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విధులలో ఉన్న మున్సిపల్ కార్మికురాలు ఒకరు ఆర్టీసీ బస్సు ఢీకొని దుర్మరణం పాలయ్యారు. అతివేగం, అజాగ్రత్తే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బోధన్ పట్టణం లోని ఆచన్ పల్లికి చెందిన రాజం నాగమణి (37) బోధన్ మున్సిపాలిటీలో లేబర్‌గా పని చేస్తుంది. సోమవారం ఉదయం సుమారు 05:00 గంటల సమయంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సఫాయి పనులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (TG 15 Z 0070) బోధన్ నుండి సంగారెడ్డి వైపు అతి వేగంగా, అజాగ్రత్తగా ప్రయాణిస్తూ నాగమణి ని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె ఎడమ కాలుకి తీవ్ర రక్త గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు. మృతురాలి కొడుకు రాజం రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. న్యాయం కోసం మున్సిపల్ సిబ్బంది, ప్రజా సంఘాల ధర్నా నాగమణి మృతితో మున్సిపల్ సిబ్బంది, పలు ప్రజా సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, ఈ ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు ధర్నా నిర్వహించి, సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతిపత్రం అందించారు.





## నిజామాబాద్ మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలి

**నిజామాబాద్ అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఆయన స్వయంగా విని, చట్ట ప్రకారం వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, కమిషనర్ 11 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ.లు, సి.ఐ.లతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిని తెలుసుకుని, పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ.. ప్రజలు నిర్భయంగా, ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులను నేరుగా స్వీకరిస్తూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రామగుండం అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది

- **మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ప్రాంతం రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా**
- **తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 27 (డీడీ9 వార్త):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ...సింగరేణి మరియు ప్రభుత్వ నిధులతో రామగుండంను రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా మార్చాలని సంకల్పించామని తెలిపారు. గడచిన రెండు సంవత్సరాల్లో దాదాపు రూ.800 కోట్లు ప్రభుత్వం నుండి మంజూరై, వివిధ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..., మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీలను ఏర్పాటు చేసి రామగుండంను మెడికల్ హబ్‌గా, అలాగే ప్రభుత్వం నిధులతో పాఠశాలలు, కళాశాలలు నిర్మించి ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని తెలిపారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాన్ని గ్రామీణ ప్రాంతాలతో అనుసంధానం చేసే రహదారి పనులు కొనసాగుతున్నాయని, కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణం ద్వారా వ్యాపార అభివృద్ధికి బాటలు వేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో 1×800 మెగావాట్ల రామగుండం బీ పవర్ హౌస్ నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని వెల్లడించారు. సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలకు అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని ఆయన తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని రాజ్ ఠాకూర్ విమర్శించారు. వందల కోట్ల రూపాయల అభివృద్ధి జరుగుతుంటే, కొంతమంది ఎమ్మెల్యే తట్టెడు మట్టి తీయలేదని దూషించడం దురదృష్టకరం అని అన్నారు. అభివృద్ధి ప్రయాణంలో కొంతమందికి స్వల్ప నష్టం కలిగినా, దీర్ఘకాలంలో మెజారిటీ ప్రజలకు లాభం చేకూరుతుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చుతాం. రామగుండం పూర్వ వైభవం పునరుద్ధరించడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం...

- **ఆలయంలో ఆయన పెత్తనం...**
- **అర్చకులు, ఉద్యోగులపై ఆజమాయిషీ**
- **బయటకు చెప్పుకోలేక బాధలు దిగమింగుకోలేక**

**కాటారం అక్టోబర్ ( డి డి 9 వార్త)**

కాళేశ్వరం ఆలయంలో ఆయనే అంత అట ఇంకా పదవిలోనే ఉన్నాననే భ్రమనో లేక... అధికార పార్టీ బలమనో తెలియదు కానీ... ఓ వ్యక్తి కాళేశ్వరం ఆలయంను తన చేతుల్లోకి తీసుకొని ఉద్యోగులు, చివరకు అర్చకులపై పెత్తనం చెలాయించడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. అతగాడి మితిమీరిన జోక్యం, ఆజమాయిషీతో ఉద్యోగులు, పూజారులు బయటకు చెప్పుకోలేక బాధలను లోలోపలే దిగమింగుకుంటున్న వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గానీ, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు గానీ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దక్షిణ కాశీ శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో అంతా నా ఇష్టం అన్నట్టుగా సదరు 'మాజీ' ఆలయ కార్యకలాపాలను తన గుప్పిట్లో ఉండాలని సిబ్బందిపై ఆజమాయిషీ చెలాయిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆలయంలో భక్తుల దర్శనాల నుంచి మొదలుకొని ఏ కార్యక్రమం తలపెట్టాలన్నా ఆయనకు చెప్పే చేయాలని అధికార జులుం ప్రదర్శించడం ఆలయ పాలన గాడి తప్పుతుందన్న విమర్శలు వస్తున్నాయి. గతంలో దేవస్థానం పాలక మండలి బాధ్యతలు చేపట్టిన సమయంలోనే ఇదే రీతిలో వ్యవహరించిన అనుభవంను ఇప్పుడు పదవి లేకపోయినా అదే భ్రమలో ఆలయ ఉద్యోగులపై ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది.




ఆలయంలో లెక్కలు, ఆదాయం, ఇతర పనులన్నీ తన పరిధిలోనే జరగాలంటూ హుంకరించడంపై అధికారులు మిన్నకుండా ఉండటం పట్ల ఆలయానికి అపవాదు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సదరు మాజీ ఆగడాలు రోజు రోజుకు మితిమీరుతున్నాయని వాపోతున్నారు. దేవస్థానంకు కళంకం తెచ్చే విధంగా అతని వ్యవహార శైలి ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ గానీ, దేవదాయ శాఖ కమిషనర్ గానీ జోక్యం చేసుకొని గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటున్నారు.





# ఏసీబీకి పట్టుబడ్డ గ్రామ పరిపాలన అధికారి

- **15 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 26, డిడి9 వార్త**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అవినీతి జలగలు దొరుకుతూనే ఉన్నాయి. ఎంతమంది దొరికినా మా తీరు మాదే అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. సోమవారం 15 వేలు లంచం తీసుకుంటూ ములకలపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో మరో అవినీతి జలగ బయట పడింది. అవినీతి నిరోధక శాఖ అధికారులకు వచ్చిన ఫిర్యాదుతో దాడి చేయడంతో పూసుగూడెం గ్రామ పరిపాలన అధికారి రూ.15000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. డి.ఎస్.పి వైవి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం వికె రామవరం పంచాయితీ కొత్తూరు గ్రామంలో గల బాధితుల భూమిని భూభారతి లో పట్టా చేపట్టాలని ఈ నెల 22 న స్లాట్ బుక్ చేసుకోగా పై అధికారులకు ఇవ్వాలని రూ 60 వేల రూపాయలను సదరు జిపిఓ డిమాండ్ చేయడంతో రూ ముప్పై వేల రూపాయలు ఫోన్ పే రూపంలో, క్యాష్ రూపంలో రూ పదివేల రూపాయలు అదే రోజు అందించగా మిగిలిన రూ 20 వేల ను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితులు ఎసిబిని ఆశ్రయించగా 15 వేల రూపాయలను సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధితుల నుంచి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పై అధికారుల పాత్ర పై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతోందని ఆయన తెలిపారు.

# మండల ఆదివాసీల చిరకాల స్వప్నం సాకారం

- **ఆదివాసీ భవన్‌కు భూమిపూజ**
- **ఆదివాసిలు చేసే కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలి - సీఐ జి. అశోక్ రెడ్డి**

**అశ్వాపురం, అక్టోబర్ 27(డిడి9 వార్త ప్రతినిధి)**



అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివాసీ భవనం నిర్మించాలనే ఆదివాసీల చిరకాల స్వప్నం సాకారమైంది. మండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఆదివాసీలు అందరు సమిష్టిగా నిర్మించబోతున్న ఆదివాసీ భవన్‌కు సోమవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ జి. అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసిలందరు ఐక్యంగా ఏర్పడి జేఏసీ తరుపున ఆదివాసీ భవనం నిర్మించుకోవడం నిజంగా గొప్ప విషయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ముందుముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు మాట్లాడుతూ, మండల కేంద్రంలో ఆదివాసీ భవనం నిర్మించాలనేది ఆదివాసీల కల అని, నేడు ఈ కల సాకారం అయ్యేందుకు బీజం పడిందని, భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆదివాసీ ఉద్యోగులకు, రాజకీయ నాయకులకు, వ్యాపారవేత్తలకు, యావత్ మండల ఆదివాసీ ప్రజానీకానికి జేఏసీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. పిలవగానే విచ్చేసిన స్థానిక సీఐకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, పెసా అధ్యక్షులు చాప ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ తాటి పూజిత, తుడుందెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శి తంగేళ్ల భద్రయ్య, అధ్యక్షులు తెల్లం శ్రీను, జేఏసీ సభ్యులు బొర్ర శ్రీను, కోర్స దుర్గరావు, కాలేటి నరసింహారావు, పర్షిక సూరిబాబు, తాటి నాని, బండ్ల తిరుమలయ్య, తాటి భద్రయ్య, చింత వెంకటేష్, ఇర్ప లక్ష్మణ్, మోహన్ రావు, కుంజా రామరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల దుస్థితిపై బిఆర్ఎస్ రాస్తారోకో: తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

- **ప్రజా రవాణాకు ఆటంకాలు, ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్లు**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**



పాలకపక్షం ప్రజా సంపదను దోచుకుంటూ రోడ్ల బాగోగులను గాలి కొదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని ఆరోపిస్తూ, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు దుమ్ముగూడెం మండలంలోని ములకాపాడు క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అధిక లోడు ఇసుక లారీల కారణంగా ధ్వంసమై, ప్రజా రవాణాకు ఆటంకాలుగా మారి, ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్లను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ కణితి రాముడు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజల సంపదను దోచుకుంటున్న ప్రభుత్వం కనీసం రహదారుల విషయంలో శ్రద్ధ చూపకపోవడం విచారకరమన్నారు. రోడ్లు ఎంతగా పాడయ్యాయంటే, ఏదేని ప్రమాదం జరిగితే కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని దుస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, అభివృద్ధి కోసం రూపాయి నిధులు కూడా తీసుకురాలేకపోతున్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా, గత పదేళ్ల కాలంలో కూడా రహదారులు ఇంత దారుణంగా లేవని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నానని చెప్పినప్పటికీ, అభివృద్ధి ఈ ప్రాంతానికి అమడదూరంలోనే ఉండిపోయిందని, గత రెండు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగకపోగా, విధ్వంసానికి గురైందని ఆరోపించారు.

**ప్రభుత్వానికి హెచ్చరిక:**

భద్రాచలం నుండి వాజేడు వరకు పాడైపోయిన రహదారులను ప్రభుత్వం తక్షణమే నిర్మించి, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కణితి రాముడు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ప్రజా పోరాటాలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీపి రేసు లక్ష్మీ, పిఏసీఎస్ డైరెక్టర్లు బొల్లి వెంకట్రావు, కాలవ పూర్ణయ్య, పార్టీ మాజీ మండల కార్యదర్శి కణితి లక్ష్మణ్, మాజీ ఉపధ్యక్షులు తునికి కామేష్, సీనియర్ నాయకులు జుంజురి జయసింహ, యూత్ కమిటీ నాయకులు రావూలపల్లి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం ఎమ్మార్పీఎస్, ఎం. ఎస్. పి నూతన మండల కమిటీ ఎన్నిక

**అక్టోబర్ 27 డిడి9 వార్త వెంకటాపురం..**



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు వెంకటాపురం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన మండల కమిటీ ఎన్నిక వెంకటాపురం లో గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జరిగింది. ఈ సమావేశానికి మండల ఇంచార్జ్ వావిలాల స్వామి మాదిగ అధ్యక్షత వహించగా... ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జ్ చింతల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మంద కృష్ణ మాదిగ ఉద్యమాల విధానాన్ని లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే విధంగా నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మరియు ఎంఎస్పి మండల అధ్యక్షులు కార్యవర్గం ఎమ్మార్పీఎస్ ఆశయ సాధన కోసం పనిచేయాలని మాట్లాడారు. నవంబర్ ఫస్ట్ తారీకు రోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని యావత్ భారత దేశ దళితుల మీద జరిగినట్టుగా భావించి, హైదరాబాదులో జరగబోయే మహా సభకు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన వెంకటాపురం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వెంకటాపురం మండల అధికార ప్రతినిధిగా చెన్నం రమేష్ మాదిగ, మండల కార్యదర్శిగా చెన్నం గౌతమ్ మాదిగ, ఎం ఎస్ పి నూతన మండల కమిటీ.. మండల అధ్యక్షులుగా వేల్పుల్ వెంకటేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధిగా కొడాలి సత్యం మాదిగ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెస్ రాష్ట్ర నాయకులు గుగ్గిల నరేందర్ మాదిగ, ఎమ్మెస్పీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు వ్యాసం మహేష్ మాదిగ, కోకిల మల్లికార్జున మాదిగ, చెన్నం శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినుల మానసిక ఆరోగ్యానికి పరిశుభ్రతే కీలకం: జడ్జి ఉదయ్ భాస్కర్ రావు

**నిజామాబాద్:**

విద్యార్థినుల మానసిక ఆరోగ్యం మెరుగుపడాలంటే పాఠశాలలు, వసతి గృహాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం ఆయన ఫుడ్ సేఫ్టీ అధికారిణిలు సునీత, నవితలతో కలిసి నిజామాబాద్ నగరంలోని జండాగల్లీలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలు, వసతి గృహాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, హాస్టల్ గదులను పరిశీలించిన జడ్జి, పాఠశాల, హాస్టల్ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. హాస్టల్‌లో, మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వార్డన్లకు తెలిపారు. మెస్ మెనూను గోడలకు అతికించాలని ఆదేశించారు. హాస్టల్‌లోని వంట గదుల పరిశుభ్రతను పరిశీలించి, ఆహార పదార్థాల నిల్వ తీరును తెలుసుకున్నారు. భోజనం తయారు చేసే విషయంలో అజాగ్రత్త పనికి రాదన్నారు. పరిసరాల శుభ్రత బాగుంటేనే విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండగలుగుతారని, పరిసరాల శుభ్రత, భోజన నాణ్యతలే విద్యార్థినుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని జడ్జి పేర్కొన్నారు. మానసికంగా దృడంగా ఉంటేనే విద్యార్థినులు మనసును విద్యపై కేంద్రీకరించగలుగుతారని అన్నారు. విద్యార్థినుల వసతి గృహాలలో భద్రత బలంగా ఉండాలని, పాఠశాల, హాస్టల్ ప్రాంగణాల పరిశుభ్రతలో శరీర విద్య ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమని వెల్లడించారు.

తనిఖీ సందర్భంగా, ఆహార పదార్థాల నిల్వ గదులు కొన్ని పరిశుభ్రంగా లేకపోవడం, కొన్ని నాణ్యతలేని ఆహార వస్తువులు ఉండటాన్ని జడ్జి ఉదయ్ భాస్కర్ రావు గమనించారు. ఆయన ఆదేశాల మేరకు నాణ్యతలేని ఆహార వస్తువులను ఫుడ్ సేఫ్టీ అధికారిణిలు స్వాధీనం చేసుకున్నారు. ఆహార వస్తువుల నిల్వలో చిన్న నిర్లక్ష్యం కూడా పెనుముప్పుగా మారుతుందని వార్డన్లకు, భోజనం తయారు చేసేవారికి సూచిస్తూ, అజాగ్రత్త పనికి రాదంటూ హెచ్చరించారు. ఈ తనిఖీలో ప్రధానోపాధ్యాయులు సాయరెడ్డి, అస్మా జరీన్, న్యాయవాది ఆశ నారాయణ వెంట ఉన్నారు.

# ఆదివాసీ జాక్ సమావేశం

**వాజేడు అక్టోబర్ 27 (DD9 వార్త):**

ఈరోజు వాజేడు మండల కేంద్రంలో ఆదివాసీ జాక్ అధ్యక్షులు పొనేం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “నవంబర్ 3న ఎటురునాగారం వద్ద లంబాడీలను తొలగించాలని, అందుకోసం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ఆదివాసీ యువకులు, మహిళలు, ప్రతి గ్రామపంచాయతీ నుండి వేలాదిగా తరలివచ్చి పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ నాయకులు అట్టు ఉపేందర్, దానసరి రాజేష్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పరిష్క సతీష్, భూమిపుత్ర రాష్ట్ర అధ్యక్షులు పొనేం రామచందర్, ANS రాష్ట్ర అధ్యక్షులు కొరస నరసింహమూర్తి, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పాయం జానకరావు, వాసం నాగరాజు, పిశా అధ్యక్షులు ఇండ్ల సమ్మయ్య, వాజేడు మండల యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక వర్షా లతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- **తెలంగాణ రైతు సంఘం డిమాండ్**
- **పత్తి, వరి చేన్లలో నష్టాన్ని పరిశీలించిన నాయకులు**

**దుమ్ముగూడెం అక్టోబర్ 27 డిడి9 వార్త**



అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తూరుబాక, రామకృష్ణాపురం, వైట్ నాగరం, బండారుగూడెం ప్రాంతాల్లో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి, వరి చేలను సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ, అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి చేలో 'ఎండాకు' తెగులు కారణంగా దిగుబడి తగ్గే అవకాశం ఉందని, ఇప్పుడు కోతల సమయంలో వర్షాలు పడటం వల్ల చేలు నేలవాలిపోయి రైతులు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అలాగే, పత్తి చేలో 'పండాకు' తెగులు వల్ల ఐదు, ఆరు క్వింటాళ్లు వచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు.

**మద్దతు ధర కన్నా సగం కూడా రావడం లేదు.**

ప్రస్తుతం తీసిన పత్తిని వ్యాపారస్తులు తేమ ఎక్కువ ఉందని, వర్షాలకు తడిచిందని సాకు చూపి రూ.4000కు మించి రేటు పెట్టడం లేదని వంశీకృష్ణ తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.8110 ఉంటే, కనీసం సగం కూడా రైతు చేతికి రాని పరిస్థితి నెలకొందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం లెక్కడితే క్వింటాకు రూ.10075 వస్తుందని, ఈ రేటును పత్తి రైతులకు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది.

**'కపాస్ కిసాన్ యాప్' రద్దు చేయాలి**

పత్తి కొనుగోలుకు సంబంధించిన 'కపాస్ కిసాన్ యాప్'ను రద్దు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ యాప్‌లో బుక్ చేసుకోకుండా సీసీఐ కేంద్రానికి పత్తిని తీసుకువెళ్తే దిగుమతి చేసుకోకపోవడం సరికాదని అన్నారు. యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని అదేరోజు పత్తిని తీసుకెళ్లకపోతే స్లాట్ రద్దయి, మళ్లీ కొత్త స్లాట్ బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి రైతన్నంగాన్ని ఇబ్బంది పెడుతుందని తెలిపారు. నెట్‌వర్క్ సరిగా లేని పరిస్థితుల్లో ఈ యాప్ సరిగా పనిచేయదని అన్నారు.

**స్వేచ్ఛా వాణిజ్యంపై అభ్యంతరం**

రైతులకు రక్షణ గోడగా నిలుస్తామన్న కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్యం పేరిట అమెరికాతో ఒప్పందం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలోకి దిగుమతి చేసుకుంటే, భారతీయ వ్యవసాయ రంగం నష్టపోతుందని తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వంశీకృష్ణ స్పష్టం చేశారు. అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు జరిగి ఆహార పంటలు దిగుమతి చేసుకోవడం అంటే దేశంలోని ప్రజలను వ్యవసాయ రంగానికి దూరం చేసినట్టేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, బొల్లి సాయిబాబు, చేలికాని వెంకన్న, ముర్రం వెంకటేష్, కాక కామయ్య, గుత్తుల జై బాబు, ఖాదర్ బాబు, వేల్పుల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**నిజామాబాద్, అక్టోబర్ 27 :**

రాష్ట్ర ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని, సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ బోధన్ మండల అధ్యక్షులు సర్ప సుదర్శన్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ నాయకులు పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత నెలలో వచ్చిన భారీ వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, సోయా చిక్కుడు పంట కొనుగోలు విషయంలో అలసత్వం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల వరదల్లో వరి, సోయా పంటలు మునిగిపోయాయని, ఏదో కాస్త మిగిలిన సోయా చిక్కుడు పంట చేతికొచ్చినా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి వీలైనంత త్వరగా సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. మంజీరా పరివాహక ప్రాంతంలో గత నెలలో వచ్చిన భారీ వరదలకు పూర్తిగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నామమాత్రంగా నివేదికలు మాత్రమే తీసుకుందని, ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించడానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత యాసంగి పంటకు బోనస్ చెల్లిస్తానని చెప్పి ఇప్పటికీ చెల్లించలేదని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం కూడా బోనస్ ఇస్తామని చెబుతున్న మాటలను రైతులు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. రైతులు నమ్మకం ఏర్పడాలంటే, ముందుగా గత యాసంగి పంటకు సంబంధించిన బోనస్‌ను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరారు. పెగడపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో ఇండ్లు మంజూరై నిర్మాణం పూర్తయినప్పటికీ, కాంట్రాక్టర్లకు ఇప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన పూర్తి రుణమాఫీ, రైతు భరోసా వంటి హామీలను పూర్తిగా నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాజురే, మనోహర్, బూత్ అధ్యక్షులు అనిల్, నాయకులు గోపి, సిరిగిరి మోహన్, మోహన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ల ముఠా గుట్టు రట్టు

- **వెంకటాపురం పోలీసులచాకచక్యం..**
- **14.213 కేజీల గంజాయి స్వాధీనం,**
- **పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు ఏడు లక్షలు.**
- **రెండు ద్విచక్ర వాహనాలు సీజ్**
- **ఒడిశా స్మగ్లర్లు సహా ఇద్దరు అరెస్ట్**
- **వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్.పి. శివం ఉపాధ్యాయ**



**వెంకటాపురం నూగురు అక్టోబర్ 27 ( డిడి9 వార్త)**

అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ వెంకటాపురం పోలీసులు కీలక విజయం సాధించారు. నిన్న, అనగా అక్టోబర్ 26 ఆదివారం నాడు, వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 14.213 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఆరుగురు నేరస్తుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను కూడా సీజ్ చేశారు. పట్టుబడిన గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 7 లక్షలు ఉంటుందని అంచనా ఉంటుందని ఏటూరునాగారం అడిషనల్ ఎస్.పి. శివం ఉపాధ్యాయ, ఐ.పి.ఎస్ తెలియజేశారు. ఏఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం, నిన్న మధ్యాహ్నం సుమారు 13:00 గంటల సమయంలో వెంకటాపురం ఎస్.ఐ. గారికి విశ్వసనీయ వర్గాల ద్వారా ఆరుగురు వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్లపై భద్రాచలం నుండి వెంకటాపురం మీదుగా ములుగు ఏరియా వైపుకు గంజాయి తరలిస్తున్నారని సమాచారం అందింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఎస్.ఐ. మరియు వారి సిబ్బంది వెంకటాపురం మండలంలోని నూగూరు గ్రామ శివారులో వాహనాల తనిఖీ నిర్వహించారు. సాయంత్రం 17:00 గంటల సమయంలో, వెంకటాపురం వైపు నుండి మూడు మోటార్ సైకిళ్లపై వస్తున్న ఆరుగురిని గమనించి, పోలీసులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి వారిని ఆపడానికి ప్రయత్నించారు. ముందున్న మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకోగా, వెనుక వస్తున్న మిగతా నాలుగురు నేరస్తులు పోలీసుల రాకను గమనించి తమ బైకులను వెనక్కు తిప్పుకునే ప్రయత్నంలో ఒక బైక్ స్కిడ్ అయి పడిపోయింది. దీంతో వారు తమ బ్యాగ్‌ను బైక్‌తో సహా వదిలిపెట్టి, వెంటనే రోడ్డుకి ఎడమ వైపు ఉన్న పంట పొలాల ద్వారా సమీపంలోని అడవిలోకి పారిపోయారు. మూడవ మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా తమ బ్యాగులను తీసుకొని వెనుకకు తిరిగి పారిపోయారు.

**అరెస్ట్ అయిన స్మగ్లర్ల వివరాలు**

పోలీసులు అదుపులోకి తీసుకున్న ఇద్దరిని విచారించగా వారిని తాటి ఇర్మా @ సత్యం మరియు మడకం రాయియెర్ర @ రమేశ్ అని గుర్తించారు. వీరిద్దరూ ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లా, మన్నెం కొండ మండలం, పెంకరాయ గ్రామ వాసులుగా తేలింది.

**గత రెండు సంవత్సరాలుగా దందా**

పోలీస్ ల విచారణలో ఈ ఇద్దరు మరియు పారిపోయిన కురం దుర్గయ్య (దుప్పులకొండ), సోడి జోగ @ జోగయ్య (సద్భానపల్లి) అనే మరో ఇద్దరు కలిసి గత రెండు సంవత్సరాలుగా రహస్యంగా గంజాయి వ్యాపారం చేస్తూ అక్రమ సంపాదన చేస్తున్నట్లు తేలింది. తెలంగాణలో గంజాయి లభించకపోవడంతో, అక్కడి నుంచి వచ్చే కొనుగోలుదారుల కోసం వీరు ఒడిశాలోని మల్కాన్‌గిరి దగ్గర ఉన్న డొంకరాయ, కేర్లంపల్లి, బాదారి, చిత్రకొండ, వడియాకేంపాడ్ ప్రాంతాల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి, తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు పొందుతున్నట్లు తెలిసింది.

**వరంగల్ మార్గంలో రవాణా**

గత వారం రోజులుగా వరంగల్ ఏరియా, ములుగు జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు వీరి వద్దకు వచ్చి గంజాయిని పెద్ద మొత్తంలో కోరగా, వీరు వారికి సుమారు 28 కేజీల గంజాయిని ఒక్కో కేజీ రూ. 10,000/చొప్పున అమ్మి, దానిని వరంగల్ ఏరియా వరకు సురక్షితంగా తరలించడానికి మూడు బైకులపై తోడుగా వస్తున్నట్టు వెల్లడించారు. ఈ క్రమంలోనే, నూగూరు



గ్రామ శివారులో పోలీసులకు చిక్కారు.

**కేసు నమోదు, పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు**

పోలీసులు స్వాధీనం చేసుకున్న మొత్తం గంజాయి 14.213 కేజీలుగా నిర్ధారించారు. పట్టుబడిన ఇద్దరిపై NDPS చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏఎస్పీ తెలిపారు. పారిపోయిన నేరస్తులైన కురం దుర్గయ్య, సోడి జోగయ్య @ జోగ, శోభనబోయిన చందు మరియు మరొక గుర్తు తెలియని వ్యక్తిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందిన వెంటనే ధైర్యంగా స్పందించి నేరస్తులను పట్టుకున్న వెంకటాపురం సి ఐ ముత్యం రమేష్ ఎస్.ఐ. తిరుపతి మరియు వారి సిబ్బందిని అడిషనల్ ఎస్.పి. శివం ఉపాధ్యాయ, ఐ.పి.ఎస్ అభినందించారు.

# దెబ్బనూతలలో పోదెం వీరయ్య పర్యటన: భూ సమస్యలపై కలెక్టర్ దృష్టికి, తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశం



**దుమ్ముగూడెం, అక్టోబర్ 27 (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ఈరోజు దుమ్ముగూడెం మండలంలోని దెబ్బనూతల గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ గిరిజనులతో చాలాసేపు గడిపి, క్షేత్ర స్థాయిలో వారి సమస్యలు మరియు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష జరిపారు. గ్రామస్థులు తమ సమస్యలను వీరయ్య గారి దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**సర్వే నెంబర్ 17 భూ సమస్యపై ప్రత్యేక దృష్టి**

గ్రామ ప్రజలు ప్రధానంగా సర్వే నెంబర్ 17లో సుమారు 30 మంది రైతులు 1985 సంవత్సరం నుండి సాగులో ఉన్నా, ఇప్పటివరకు వారికి భూయాజమాన్య హక్కు పత్రాలు అందలేదని తెలియజేశారు. ఈ భూములను ఇరిగేషన్ శాఖ సీ.ఏ. భూములుగా అటవీశాఖకు బదిలీ చేయాలనే యోచనపై వీరయ్య గారు స్పందించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కారణంగా చర్ల మరియు దుమ్ముగూడెం మండలాలు ఎక్కువ నష్టపోయినందున, ఈ ప్రాంతాల్లోని భూములను సీ.ఏ. భూముల కింద చూపవద్దని తాను కలెక్టర్ గారిని ప్రత్యేకంగా కోరినట్లు తెలిపారు. అనంతరం, ఆయన అటవీ ప్రాంతాన్ని వ్యక్తిగతంగా సందర్శించి భూముల స్థితిగతులను పరిశీలించారు.

**రెవెన్యూ పట్టాల సవరణకు తహశీల్దార్‌కు ఆదేశం**

రెవెన్యూ పట్టాల విషయంలో నెలకొన్న గందరగోళంపై వీరయ్య గారు తహశీల్దార్‌తో మాట్లాడారు. భూభారతి వెబ్‌సైట్‌లో వివరాలు సక్రమంగా అప్‌డేట్ చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్ గారు వెంటనే స్పందించి ఆన్‌లైన్‌లో అవసరమైన సవరణలు చేపడతామని హామీ ఇచ్చారు.

**మౌలిక సదుపాయాలపై తక్షణ చర్యలకు ఆదేశం**

గ్రామ ప్రజలు త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్‌లు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, విద్యుత్ సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్లకు సైడ్ గ్రావెల్ పనులు, నూతన అంతర్గత రహదారులు వంటి మౌలిక వసతుల కొరతను కూడా వీరయ్య గారి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి హామీ**

గ్రామంలోని 89 కుటుంబాల్లో కేవలం 17 కుటుంబాలకు మాత్రమే "ఇందిరమ్మ ఇల్లు" పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయని, మిగతా అర్హులందరికీ ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరగా, దానిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, తాగునీటి సమస్య పరిష్కారానికి వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచనేని వినీల్, సీనియర్ నాయకులు నటరాజు స్వామి, తమల వెంకటేశ్వర్లు, కొల్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, కాపుల శ్రీను, తిరుపతి రావు మరియు ఇతర మండల, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీ యువత అందించిన చేయూత

- **వనవాసీ విద్యార్థులకు పాదరక్షల అందజేత**
- **ఆదివాసీ యువత చాటిన సేవాగుణం**

**చర్ల, అక్టోబర్ 27 ( డిడి 9 వార్త )**




చర్ల మండలం దేవరాపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువకులు ఈ రోజు వనవాసీ విద్యార్థులకు పాదరక్షలను పంపిణీ చేసి దాతృత్వం ప్రదర్శించారు. కనీస మౌళిక సదుపాయాలు లేని మారుమూల గ్రామాల నుండి వచ్చి విద్యనభ్యసిస్తున్న వారికి తమవంతు సహకారమందించి వారికి వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశంతో పాయం కృష్ణమూర్తి, మల్లం రాజుల నేతృత్వంలోని యువకుల బృందం విద్యార్థులకు వితరణ అందించడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ యువకుల ఆదర్శం పలువురికి మార్గదర్శకంగా ఉందన్నారు. కష్టించి పనిచేసిన నగదులో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అబినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి వారి స్ఫూర్తితో మరింత మంది పేద విద్యార్థుల చదువులకు అండగా నిలవాలని కోరారు. ప్రస్తుత సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యత వెలకట్టలేనిదని అన్నారు. చదువుకున్న వారికే భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కష్టించి చదవాలని విజ్ఞప్తి చేసారు. క్రమ పద్ధతిలో చదివితే భవిష్యత్ బాగుంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనంలోకి తీసుకోవాలని కోరారు. వనవాసీ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా చదువులలో రాణించి సంస్థతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, దేవరాపల్లి యూత్ సభ్యులు కల్లూరి నాగరాజు, నూప జగపతి రావు, తెల్లం సురేష్, శాంసన్, పాయం చంటి, ఉబ్బా బాలకృష్ణ, వాగె రమేష్, పాయం సన్యాసి, మడకం తిరుపతిరావు పాల్గొన్నారు.



# ఐటీడీఏ పరిధిలో పీసా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి

- **-జై ఆదివాసీ యువశక్తి ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు కొడిపే నయోమి...**

**మంగపేట అక్టోబర్ 27(డీడీ 9వార్త)**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో జై ఆదివాసీ యువశక్తి నాయకురాలు ఈసం ఇందు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జై ఆదివాసి యువశక్తి మహిళా జిల్లా అధ్యక్షురాలు కోడిపే నయోమి మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో 5 సంవత్సరాలకు ఒకసారి ఐటీడీఏ పీఓ పీసా చట్టం ప్రకారం డిప్యూటీ తహసీల్దార్ కంటే తక్కువ ర్యాంక్ కానటువంటి ప్రభుత్వ ఉద్యోగిని నియమిస్తూ ప్రతీ గ్రామానికి ఒక పీసా ఉపాధ్యక్షుడిని, పీసా కార్యదర్శిని, సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందని అన్నారు. చివరిసారిగా ఎన్నుకున్న కమిటీల కాలపరిమితి అయిపోయి 11 నెలల కాలం అయినా ఐటీడీఏ పీవో ఇప్పటివరకు పీసా గ్రామ కమిటీలు వేయకుండా కాలయాపన చేస్తూ, ఇసుక సొసైటీలకు, వైన్స్ షాపులకు మరియు ఇతర పనులకు కమిటీలు లేకుండానే చట్ట విరుద్ధంగా అధికారులను గ్రామాలకు పంపించి ఆదివాసుల హక్కులకు భంగం కలిగే విధంగా పీసా గ్రామసభలు నిర్వహించడం చూస్తే ఐటీడీఏ పీవో, కలెక్టర్‌కి ఆదివాసి చట్టాల మీద గౌరవం లేదని, ఆదివాసుల చట్టాలను ఏజెన్సీలోని గిరిజనేతరులకు చుట్టాలుగా మార్చారని స్పష్టంగా కనిపిస్తోందని వాపోయారు. అలాగే పీసా కమిటీలు లేకుండా ఎలా పరిపాలన చేస్తారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పీసా కమిటీలు ఏర్పాటు చేసిన తర్వాతనే పీసా గ్రామ సభలు నిర్వహించాలని లేని పక్షంలో జై ఆదివాసి యువశక్తి ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసం ఇందు, జై ఆదివాసీ యువశక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం భారతి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఏఓ

- **భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ.60 వేలు డిమాండ్ చేసిన గ్రామ పరిపాలనాధికారి బానోత్ శ్రీనివాస్ నాయక్**
- **ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు**

**కొత్తగూడెం అక్టోబర్ 27 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులు దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా గ్రామ పరిపాలనాధికారి (వీఏఓ) బానోత్ శ్రీనివాస్ నాయక్‌ను ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలోని బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది.

వివరాల్లోకి వెళ్తే....పూసుగూడెంకు చెందిన ఓ రైతుకు సంబంధించిన వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిమిత్తం వీఏఓ శ్రీనివాస్ నాయక్ రూ.60 వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో రైతు నుంచి రూ.40 వేలు తీసుకున్న వీఏఓ, మిగిలిన బకాయి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. వీఏఓను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డీఎస్పీ రమేష్ ఈ సందర్భంగా తెలిపారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- **డిసెంబర్ నెలలోపు పూర్తిచేయాలి**
- **సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి సీతక్క**
- **మేడారం జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి**

**తాడ్వాయి (అక్టోబర్ 27డిడి 9వార్త):-**

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను పరిశీలించి పనులలో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రీ గారు మేడారం దేవాలయం అభివృద్ధి పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం గేట్ పిల్లర్ల ఏర్పాటు చేయాలని, నాణ్యత లోపించకుండా స్టీల్, సిమెంట్ తో పుట్టింగ్ చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను చేశారు. ప్రతి రోజు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , ములుగు ఎస్పీ డా శబరిష్ ,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ,అదనపు కలెక్టర్ సివిల్ సప్లై సంపత్ రావు ,ఆర్డీఓ వెంకటేష్ , డీఎస్పీ రవీందర్ ,స్థానిక తహశీల్దార్ సురేష్ బాబు , ఆర్ ఆండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు,పూజరుల సంఘం అధ్యక్షులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.











# కాంగ్రెస్ పాలనలో రోడ్లన్నీ అస్తవ్యస్తం

- **అభివృద్ధి ఆమడ దూరం**
- **బీఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ**
- **జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా సమస్యలపై పట్టింపు కరువు:**
- **భద్రాచలంలో బీఆర్ఎస్ ఆందోళన**

**భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని రోడ్లన్నీ పూర్తిగా విధ్వంసానికి గురయ్యాయని, అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆయన ధ్వజమెత్తారు. భారత రాష్ట్ర సమితి జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సూచనల మేరకు ఈరోజు భద్రాచలం మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ నిరసన చేపట్టారు. నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారిని తక్షణమే బాగు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడీ కారణంగానే రోడ్లన్నీ పాడైపోయి, ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీనా మేషాలు లెక్కించడం దారుణమన్నారు. భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా మిగిలిన అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, స్థానిక ఐటీడీఏ పీఓ నిరంతరం ప్రయాణించే ప్రధాన రహదారి కూడా గుంటలమయంగా మారిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీస పట్టింపు లేకుండా జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, అభివృద్ధి శూన్యమని మానే రామకృష్ణ విమర్శించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా రాజు, బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, బాసిపోయిన మోహన్ రావు, అంబటి కర్ర కృష్ణ, పార్టీ నాయకులు కుందూరి అప్పారావు, కాపుల సూరిబాబు, పసుపులేటి రమేష్, ఇమంది నాగేశ్వరరావు, జక్కం గోపి, కొల్లిపాక శివ, ఆకోజు పృధ్వి, తాండ్ర ప్రసాద్, sk అబ్దుల్ ఖాదర్, చిట్టిమల్ల అనిల్ కుమార్, కల్లూరి శ్రీరాములు, మహిళా నాయకురాళ్లు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ప్రియాంక, రవికుమారి కామేశ్వరి, సలోమి, తదితరులు పాల్గొన్నారు

# మేడారం లో రైతు సహకార సంఘం గోదాం ఏర్పాటు చేయాలి.......

**తాడ్వాయి (అక్టోబర్ 27డిడి 9వార్త):-**

మేడారం లో రైతు ల కోసం సహకార సొసైటీ గోదాం ఏర్పాటు చేయాలి అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గారికి ఈరోజు రైతు లు వినతి పత్రం ఇచ్చారు. మేడారం అభివృద్ధి పనులు పరిశీలించడానికి వచ్చిన మంత్రి సీతక్క గారికి రైతులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్రావు పటేల్,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ మేడారం లో రైతు సహకార రైతు గోదాం ఏర్పాటు చేరినట్లు అయితే మేడారం చుట్టు ప్రక్కన ఉన్న ఆరు గ్రామపంచాయతీలలో ఉన్న 18 గ్రామాలలో రైతులకు యూరియా కోసం తాడ్వాయి వెళ్లే ఇబ్బంది తప్పుతుంది అని అన్నారు బయక్కపేట కల్వపల్లి నార్లపూర్ వెంగ్లాపూర్ గోనేపల్లి ఎలుబాక పడిగాపూర్ ఊరట్టం కొత్తూరు కన్నెపల్లి రెడ్డిగూడెం మేడారం గోనేపల్లి తదితర గ్రామాలలో రైతులకు తాడ్వాయి వెళ్లే బాధలు తప్పుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్ప వీరమోహన్ రావు, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ములుగు నియోజకవర్గం ఇంచార్జి జాలిగపు జంపన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణ , తాడ్వాయి మండల సోషల్ మీడియా ఇంచార్జి గజ్జెల రాజశేఖర్ , నాయకులు పాల్గొన్నారు

# భద్రాచలంలో ఘనంగా "నెక్సన్ షోరూం" ప్రారంభం

- **ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్యల చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**భద్రాచలం, అక్టోబర్ 27 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లో ఎస్.ఎల్.బి.టి పెయింట్స్ మరియు జనరల్ వారి నూతన "నెక్సన్ షోరూం" ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి భద్రాచలం శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ తెల్లం వెంకటరావు, రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ముందుగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, చైర్మన్ పోదేం వీరయ్య రిబ్బన్ కట్ చేసి షోరూంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రాచలంలో సాంకేతికతతో కూడిన "నెక్సన్ షోరూం" ప్రారంభించడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు.

ఈ వేడుకలో ఎస్ఎల్బీటీ అధినేతలు సెట్టి వేణు, భూమా తేజ లు అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే వెంకటరావుకి, చైర్మన్ పోదేం వీరయ్యకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద సంఖ్యలో ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.







# అభివృద్ధి పేరుతో పార్టీ మారాడు

- **తను మాత్రం బాగా అభివృద్ధి అయ్యాడు**
- **రోడ్లు మరమ్మత్తులు చెయ్యాలని చేపట్టిన రస్తారాకోలో**
- **ఎమ్మెల్యే పై మండిపడ్డ కృష్ణారెడ్డి**

**వాజేడు, అక్టోబర్ 27 (DD9 వార్త):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా రోడ్లపై తట్టెడు మట్టీ కూడా పోసిన దాఖలాలు లేవు అని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. అభివృద్ధి కోసం పార్టీ మార్చానని చెప్పిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, తాను మాత్రం బాగానే అభివృద్ధి చెందారని, ప్రజలను గాలికి వదిలేశారని వాజేడు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పెనుమల్ల కృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు.

వాజేడు మండల పరిధిలోని మురుమూరు గ్రామపంచాయతీ అరుణాచలపురం శివారులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల పై రాస్తారోకో చేపట్టారు. రోడ్లు మరమ్మత్తు చేయాలన్న డిమాండ్‌తో ప్రజలు, పార్టీ కార్యకర్తలు రోడ్డుపైకి దిగారు. అయితే పోలీసులు ఆందోళనను భగ్నం చేశారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ "ప్రజల ఇబ్బందుల కోసం ప్రశ్నిస్తే పోలీసులతో ఈడ్చుకెళ్తారా?" అంటూ నినాదాలు చేశారు.

**ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ**

"గతంలో వాజేడు నుండి భద్రాచలం వెళ్లేందుకు రెండు మూడు గంటల సమయం పట్టేది కానీ ఇప్పుడు ఆరు ఏడు గంటలు పడుతోంది. రహదారులు పూర్తిగా గుంతలతో నిండిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇది ప్రజల దురదృష్టం, ప్రభుత్వ వైఫల్యం" అని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం అయ్యిందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని పార్టీ పెద్దలకే ఖాతాదారుగా పనిచేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు ఆయన ఏ మేలు చేయలేదని కృష్ణారెడ్డి మండిపడ్డారు. వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారులను యుద్ధ ప్రాతిపదికన నిర్మించకపోతే, బీఆర్ఎస్ తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. "ఇదేమీ రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం సీఎం డౌన్ డౌన్"అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పూసం నరేష్, ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షులు గొంది రమణారావు ,పార్టీ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, దయాలు,మండల యూత్ అధ్యక్షులు ముడిగ తిరుపతి, సాంబ,భుజంగరావు పాల్గొన్నారు.



# మానవత్వం పరిమళించిన వేళ..!

- **సీనియర్ న్యాయవాది మాదిరెడ్డి వెంకట రమణ రావు ఉదారత**
- **పారిశుధ్య కార్మికులకు రూ. 50,000 వితరణ**
- **భద్రాచలం పంచాయతీ కార్మికుల శ్రమ మరువలేనిది - ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, అక్టోబర్ 27 (DD9 వార్త)**

మానవతా విలువలకు పట్టం కడుతూ, భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మాదిరెడ్డి వెంకట రమణ రావు తమ ఉదారతను చాటుకున్నారు. తమ దివంగత తండ్రి మాదిరెడ్డి దయానంద సరస్వతి గారి జ్ఞాపకార్థం, భద్రాచలం పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ. 50,000/ (యాభై వేల రూపాయల) నగదును విరాళంగా అందించారు. ఈ వితరణ కార్యక్రమం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఐఏఎస్ సమక్షంలో జరిగింది.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ బి. రాహుల్ మాట్లాడుతూ, సీనియర్ న్యాయవాది మాదిరెడ్డి రమణరావు గారు సహృదయంతో తమ తండ్రి జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు ఇటువంటి సాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది చాలా మంచి కార్యక్రమమని కొనియాడారు.

న్యాయవాది మాదిరెడ్డి వెంకట రమణ రావు మాట్లాడుతూ, తమ నాన్నగారి జ్ఞాపకార్థం గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ కార్మికులకు తమ వంతు సహాయంగా రూ. 50,000/ ఇస్తూ వస్తున్నానని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం ఐటీడీఏ పీఓ బి. రాహుల్ గారి సమక్షంలో సహాయం అందించడం తమకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ, వారి సేవలు వెలకట్టలేనివని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉండటంలో వారి పాత్ర కీలకమని రమణ రావు గారు అన్నారు. నిరంతరం, ప్రతి రోజు క్రమం తప్పకుండా పట్టణం మొత్తాన్ని శుభ్రం చేస్తూ వారు పడే శ్రమ ఎంతో విలువైనదని చెప్పారు. పారిశుధ్య కార్మికులు రమణ రావు గారికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ చైతన్య, రామహంస, అనిల్, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

